ద్వారా టెండర్లు కోరుచున్నారు. 1) కళ్యాణదుర్గం మార్కెట్ యార్డు నందు మొదటి అంతస్తులో చర్చించు గది మరియు అతిథి గృహము నిర్మించుటకు రూ॥ 10.00 లక్షలు 2) కళ్యాణదుర్గం మార్కెట్ యార్డు నందు సి.సి. రోడ్డు రెండవ గేటు నుండి గోదాముల వరకు వేయుటకు రూ.10.00లక్షలు 3) కళ్యాణదుర్గం మార్కెట్ యార్డు నందు మరుగు దొడ్లు నిర్మించుటకు రూ. 5.00లక్షలు 4)తాడిపత్రి మార్కెట్ యార్డులో మిగిలి ఉన్న కార్యాలయ భవనము నిర్మించుటకు రూ. 10.00 లక్షలు 5) 1000 లీటర్ల ఆర్.ఓ. ప్లాంటు నిర్మించుటకు రూ. 6.00లక్షలు 6) అదనపు మరమత్తులు మరియు కార్యాలయ భవనములకు నిర్వహించుటకు రూ.6.00లక్షలు. టెండర్లు స్వీకరించు చివరి తేదీ : 06.05.2011 సా॥ 5.00 గం. వరకు. మిగతా వివరములకు **https://tender.eprocurement.gov.in/** మీద మరియు కార్యనిర్వాహక ఇంజనీరు (వ్యవసాయమార్కెటింగ్) వారి కార్యాలయ పనివేళ్ళలో 08562-247719 ద్వారా సంప్రదించగలరు.

**సం/- కార్యానిర్వహాక ఇంజనీరు, (వ్యవసాయ మార్కెటింగ్), కడప.**


# M.B. Smelters Pvt. Ltd.

**Site No-72, Manesamudram Area,**
**HINDUPUR - 515 212.**
**Anantapur Dist. (A.P)**

## బహిరంగ ప్రకటన

ఇందు మూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా ప్రస్తుతమున్న 6,715 టన్నుల మ్యాంగనీసు అలాయ్స్ ఉత్పాదక శక్తికి అదనముగా 86,985 టన్నుల మ్యాంగనీసు అలాయ్స్, 14,200 టన్నుల సిలికాన్ అలాయ్స్ మరియు 20,000 టన్నుల స్లాగ్ ఊల్‌ను ఒక సంవత్సరమునకు ఉత్పత్తి చేయుటకు కేంద్రప్రభుత్వ పర్యావరణము మరియు అడవుల మంత్రిత్వశాఖ నుంచి అనుమతి లభించియున్నది. దీనికి సంబంధించిన పూర్తి వివరములు పై కార్యాలయము వెబ్‌సైట్ http://enfor.nic.in నందు పొందవచ్చును.

**- N.K. DORAI, Vice President (Works)**


అనంతపురం అర్బన్, న్యూస్‌లైన్ : నీటి వసతి ఉన్న భూముల్లో మిరపపంట సాగు చేసే రైతులు కాంప్లెక్స్ ఎరువులు వాడనవసరం లేదని రెడ్డిపల్లి కృషి విజ్ఞానకేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ పి. లక్ష్మిరెడ్డి సూచించారు. నిక్రా ప్రాజెక్ట్ ఇన్‌చార్జ్ మురళీకృష్ణ, ఎస్ఆర్ఎఫ్‌లు అనిత, అనిల్‌లతో కలిసి ఆయన గురువారం బుక్కరాయసముద్రం మండలంలోని రెడ్డిపల్లి, నార్పల మండలంలోని చాములూరు, చక్రాయపేట గ్రామాల్లో సాగులో ఉన్న మిరపపంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో అధిక ఉష్ణోగ్రతలు నెలకొన్న నేపథ్యంలో మిరపకు ఆకుముడత, తామర పురుగులు, నల్లి ఆశిస్తాయన్నారు. వీటి నివారణకు ఒక లీటరు నీటిలో 2 మిల్లీలీటర్ల పాసలోన్ కీటకనాశిని కలిపి పంటపై పిచికారి చేయాలని సూచించారు. మిరప పంటకు ఎక్కువగా కాంప్లెక్స్ ఎరువులు వాడుతున్నారని, ప్రత్యామ్నాయంగా ఎకరానికి 20 కేజీలు యూరియా, 10 కేజీల పొటాష్, 10 కేజీల వేపచెక్క వేస్తే మంచి దిగుబడులు లభిస్తాయని రైతులకు సూచించారు.

## ఆక్యుపెన్సీ రేషియో పెంపునకు వినూత్న ప్రయోగం

అనంతపురం క్రైం, న్యూస్‌లైన్: ఆక్యుపెన్సీ రేషియో(ఓఆర్) పెంచి సంస్థను నష్టాల బాటనుంచి గట్టెక్కించేందుకు వినూత్న ప్రయోగాన్ని చేపట్టినట్లు స్థానిక ఆర్టీసీ ఆర్ఎం యాదగిరి తెలిపారు. ఈ మేరకు కొత్త తరహాలో ముంద్రించిన రెండు రకాల స్టిక్కర్లను ఆయన గురువారం తన కార్యాలయంలో ప్రదర్శనకు ఉంచారు. 'డ్రైవరు గారు...కండెక్టర్ గారు..బస్సులో కనీసం 35 మంది ప్రయాణికులు ఉన్నప్పుడే బస్టాండ్ నుంచి బయల్దేరాలి' అనే స్టిక్కర్‌తోపాటు 'బస్ అడ్వాన్స్‌డ్ రిజర్వేషన్ ఎనీవేర్ టూ ఎనివేర్ ట్రావెల్' స్టిక్కర్లను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆర్ఎం మాట్లాడుతూ స్టిక్కర్లను అన్ని డిపోల్లో ప్రయాణికులకు కనిపించేలా ప్రదర్శించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. స్టిక్కర్ కనిపించిన ప్రతి సారి కండక్టర్ లేదా డ్రైవర్ కనీసం పదిమందిని అయినా ఎక్కించుకునేలా కృషి చేస్తారని, ఫలితంగా ఆక్యుపెన్సీ రేషియో పెరుగుతుందన్నారు. ప్రయాణికులను మర్యాద పూర్వకంగా పలకరించడం, చిరునవ్వుతో బస్సులోకి ఆహ్వానించడం, వృద్ధులు, వికలాంగులు, చిన్న పిల్లలు, మహిళల పట్ల గౌరవంగా మెలుగుతూ ప్రయాణికుల సంఖ్యను పెంచుకొనేలా సిబ్బందికి అవగాహన కల్పించినట్లు తెలిపారు. 'బస్ అడ్వాన్స్‌డ్ రిజర్వేషన్ ఎనీవేర్ టూ ఎనివేర్ ట్రావెల్' పేరుతో ఆర్టీసీ బస్సుల్లో అడ్వాన్స్‌గా టికెట్ బుక్ చేసుకొనే అవకాశం కల్పించినట్లు తెలిపారు.

## మానసిక ఆందోళన వీడితే విజయం తథ్యం

అనంతపురం ఎడ్యుకేషన్, న్యూస్‌లైన్: విద్యార్థులు మానసిక ఆందోళనను వీడితే విజయాన్ని సాధించి ఉన్నత శిఖరాలకు చేరవచ్చని హోమియో డాక్టర్ శ్రీనివాసులు అభిప్రాయపడ్డారు. స్థానిక విశ్వాస్ కోచింగ్ సెంటర్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 26న నిర్వహించిన జిల్లా స్థాయి పాలిటెక్నిక్ ప్రవేశపరీక్ష(సీప్) మోడల్ టెస్ట్‌లో ప్రతిభ చూపిన విద్యార్థులకు గురువారం బహుమతి ప్రదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ప్రథమ, ద్వితీయ, తృతియ స్థానంలో నిలిచిన పి.శృతి, విశ్వేశ్వరనాయుడు, జి.బాలకృష్ణ ప్రసాద్‌లకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన శ్రీనివాసులు బహుమతులను ప్రదానం చేశారు. ఎస్.గైబువల్లి, అజ్మతుల్లా. ఫయాజుద్దీన్ పాల్గొన్నారు.


SRIT INSTI
Rotarypuram
Phone : 08554-2
WALK-I
For the position
ASSISTANT PROFESSORS

| DEPARTMENT | Q |
| --- | --- |
| CSE & EEE | Ph.D |

Interested cand
i.e. SUNDAY at 10-00
Venue : SRIT Campus

WANTE
Well qualified
RESIDENTIAL CAMP
following vacancies.
HIGH SC
TELUGU : Candida
and have 3 years wo
reputed English Mediu
Salary : Rs. 6500/-
English : Candidate
years experience in Teach
Salary : Rs. 7000/-
Maths : Candidate
Maths specialization a
teaching 10th Maths.
Salary : Rs. 9000/-
Physics + Biolog
B.Ed. in Science specializ
reputed English Medium S
Salary : Rs. 8000/-
P.E.T. : Candidate m
in a reputed English M
Salary : Rs. 5000/-
Computer Teac
Computers with 3 years
Salary : Rs. 7000/-
Interested candidate
& Bio-Data within 7
Th
UDAY K
GUMMAIA
Gorant